ఎల్ఓసీ అందజేత



బాధితులకు ఎల్ఓసీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 25: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం వినాయకనగర్ డివిజన్‌కు చెందిన అమృతకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.50వేల చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరశురాంరెడ్డి, వెంకన్న, బాలకృష్ణ గుప్త, శివగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ చెత్తను సేకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి

మేడ్చల్, నవంబరు 25 : ప్రతి రోజూ డోర్ టూ డోర్ చెత్త సేకరించాలని సిబ్బందికి మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం చెత్త సేకరణపై సిబ్బందితో చైర్‌పర్సన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త సేకరణలో సిబ్బంది అలసత్వాన్ని సహించమన్నారు. ప్రతి వీధి, ఇంటి నుంచి చెత్తను సేకరించాలని సూచించారు. తడి, పొడి, హానీకరమైన చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త సేకరణ వాహనాలు మరమ్మతులకు గురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలన్నారు. నీటి సరఫరా విషయంలో వాటర్‌మెన్‌లు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ సుందర్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విగ్నేశ్, మున్సిపాలిటీ జవాన్లు, డ్రైవర్లు, వాటర్‌మెన్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి



డీఆర్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగులు

- దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందించాలి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 25: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందించాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ డిమాండ్ చేశారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్, డీఆర్ఓలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ. 4వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిదని, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయలేదని, పింఛన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, జీఓను ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ పరిశ్రమల్లో నిరుద్యోగ దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు మల్లేష్, లక్ష్మీపతి, బాలయ్య, శివ,రమేష్, గంగారెడ్డి, కోటయ్య, బ్రహ్మయ్య, నిరాజారెడ్డి, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25: హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వార్డెన్‌ను ఆదేశించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బీసీ బాలుర,ఎస్సీ బాలికల,ఎస్సీ బాలుర,గిరిజన బాలికల పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంటశాలను, స్టోర్ రూంలో కలియ తిరిగి పరిశీలించారు. తడి లేకుండా సామగ్రిని నిలువ ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించని అధికారులపై చర్యలు తప్పవని చెప్పారు. హాస్టళ్లలో కల్పిస్తున వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజని, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పట్టణంలోని హాస్టల్‌ను సందర్శించి వంటశాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

రెడ్డి సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు

మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, నవంబర్ 25: మల్లాపూర్ డివిజన్ రెడ్డిసంఘం నూతన అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. సంఘం నూతన కార్యవర్గసభ్యులు అధ్యక్షులు కాసం రాజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాలతో సత్కరించి ఎమ్మెల్యే అభినందించారు. రెడ్డిసంఘం అభివృద్ధికి అన్నివిధాలుగా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కాసం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ముత్యంరెడ్డి, సహకోశాధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నేరేడ్‌మెట్: రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాచకొండ ఎస్‌వోటీ డీసీపీ మురళీధర్ గారి సూచనల మేరకు ఏహెచ్‌టీయూ రాచకొండ ఆధ్వర్యంలో వినాయకనగర్‌లోని జడ్పీ హైస్కూల్‌లో సైబర్‌నేరాలు, మానవ అక్రమరవాణాపై ఏహెచ్‌టీయూ ఎస్సై కె. రాములు నాయక్, ఏఎస్ఐ జి వెంకటస్వామి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాలకు గురైతే సైబర్ క్రైం డయల్ 1930 డయల్ చేయాలని సూచించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలి

నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాములు నాయక్

మల్కాజిగిరి, నవంబర్ 25: అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాచకొండ కమిషనరేట్ ఎస్సై రాములు నాయక్ సూచించారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని జిల్లా పరిషత్ స్కూల్‌లో యాంటీ ర్యాగింగ్, చైల్డ్ లేబర్, మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు నాయక్ మాట్లాడుతూ ర్యాగింగ్ చట్టపరంగా నేరమని అన్నారు. లైంగిక వేధింపులు చేస్తున్న వారిపై పోలీసులుకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని అన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, వీటి గురించిన సమాచారం ఫోన్ నంబర్ 1091, 100, 1098లో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటస్వామి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

పూడూరు గ్రామంలోని వార్షికోత్సవ పూజలో పాల్గొన్న స్వాములు

మేడ్చల్ రూరల్, నవంబర్ 25: మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలోని హరహర నందన అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా హోమం, అభిషేకాలు, దేవాతామూర్తుల పూజలు, నిర్వహించారు. గురుస్వామి మల్లారెడ్డి అయ్యప్ప స్వామి పడి ముట్టించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, నవంబర్ 25: కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం ఓల్డ్ మల్లాపూర్, పిట్టల బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యుత్ ఏఈ నాగరాజుతో కలిసి కాలనీలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిన స్తంభాలను పరిశీలించారు. వెంటనే విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఏఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, నాయకులు రవి, వాసుగౌడ్, నాగరాజు, మధుసూదన్, భారతి, రఘు, మహేష్, అంజన్న, రాములు ఉన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25: డిసెంబర్ 1న చేపట్టిన మాలల సింహగర్జన మహాసభ విజయవంతానికి చేపట్టిన మాలమహానాడు పాదయాత్రను జయప్రదం చేయాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లో మాల మహానాడు సమావేశం సోమవారం జరిగింది. పాదయాత్ర ఈనెల 29న సికింద్రాబాద్ చేరుకుంటుందన్నారు.ఈసమావేశంలో జిల్లా కన్వీనర్‌పరశురాం,నాయకులు దాసు, మాజీ ఎంపీటీసీ నర్సింగ్ రావు, వీరేశం, ఆంజనేయులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లో మాలమహానాడు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిప్పల నర్సింగ్ రావు తదితరులు

ఎంఎల్ ఆర్ఐటీఎం కళాశాలలో ఈ-సమ్మిట్

- రోబోట్ 2.0 ప్రారంభం

దుండిగల్,నవంబర్ 25 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మర్రి లక్ష్మణరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(ఎంఎల్ఆర్ఐటీఎం) కళాశాలలో సోమవారం ఘన ఈ-సమ్మిట్, రోబోట్ 2.0 కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, పారిశ్రామిక నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. యువతలో సామాజిక బాధ్యతను పెంచడంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. వినియోగదారుల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడం నేటి సమాజానికి అవసరమన్నారు.

ఈ-సమ్మిట్, రోబోట్ 2.0 వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆవిష్కరణ శక్తిని వెలికితీయడానికి ఒక వేదికగా పనిచేస్తాయని పేర్కొన్నారు. సదస్సులో వర్క్‌షాప్‌లు, స్టార్టప్ ఎక్స్‌పో, ఐడియా థాన్, మాక్ ఇంటర్వ్యూలు, ప్యానల్ చర్చలు, కెరీర్ గైడెన్స్ వంటి అనేక కార్యక్రమాలతో పాటు రోబోట్ 2.0లో లైన్ ఫాలోయింగ్ రోబో,రోబో సాకర్, జలవిహార్, రోబో రేస్, రోబో సుమో వంటి పోటీలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం కన్స్యూమర్ ఎఫైర్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్, ప్రొఫెసర్ బీజన్‌కుమార్ మిశ్రా, పల్లే సృజన వ్యవస్థాపకులు బ్రిగేడియర్ పీ.గణేశం, బ్రిమ్-ఎక్స్ వెంచర్స్ వ్యవస్థాపకుడు చైతన్య చిరుమామిళ్ల, ఏఐఆర్ఏ చైర్మన్ కిషన్ పీఎస్‌వీతోపాటు ఎంఎల్ఆర్ఐటీఎం డైరెక్టర్ డాక్టర్ పీ.శ్రీధర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మురళీ ప్రసాద్, కన్వీనర్ డాక్టర్ జీ.అమర్నాథ్, విద్యార్థుల సంఘ అధ్యక్షుడు మాధవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-సమ్మిట్‌లో పాల్గొన్న అతిథులు, కళాశాల యాజమాన్యం

విజ్ఞాన ప్రదర్శనలు నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి

ఉప్పల్, నవంబర్ 25: విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యతను పెంపొందిస్తాయని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ ఏర్పాటుకు సహకారం అందించిన ఎన్‌జీఓ ఆగస్త్యను కార్పొరేటర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, స్కూల్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, నేతలు కొండల్‌రెడ్డి, జగన్, శేఖర్, మహమ్మద్, శ్రీనివాస్, అశోక్‌చారి, షఫి, శ్యామ్, ఎన్‌జీఓ ప్రతినిధులు వికాస్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల

కీసరగుట్టలో కార్తీకదీపాలను వెలిగిస్తున్న మహిళలు

స్వామి దర్శనానికి తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు

కీసరగుట్టలో కార్తీక పూజలు

కీసర, నవంబర్ 25: కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో కీసరగుట్టకు భారీగా భక్తులు తరలి వచ్చారు. ఉదయం నుంచి స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచిఉన్నారు. శివనామస్మరణతో కీసరగుట్ట మారుమోగింది. మూలవిరాట్‌స్వామివారికి తేనె, ఆవుపాలు, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. కీసరగుట్టకు పరిసర ప్రాంతాల్లో ఉన్న శివలింగాలకు భక్తులు అభిషేకాలను నిర్వహించారు.

కీసరగుట్టలో పూజలు నిర్వహించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం. హన్మంత్‌రావు, ఆలయ ప్రాంగణంలో కలెక్టర్‌కు ఘనంగా సత్కరించి ఆశీర్వచనం చేస్తున్న వేదపండితులు

శామీర్‌పేట: కార్తీక సోమవారం సందర్భంగా అలియాబాద్‌లోని శివాలయంలో సోమవారం గ్రామస్తులు, పెద్దలు రుద్రాభిషేకాలు నిర్వహించి, దీపారాధనలు చేశారు.

ఉత్సాహంగా కార్తిక వన భోజనాలు

కార్తిక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని నగరంలో పలుచోట్ల వన భోజనాలు నిర్వహించారు. శివ పార్వతులు, విష్ణుమూర్తికి ప్రీతి పాత్రమైన మాసం కావడంతో భక్తులు ముందుగా శివారాధన చేసి, బంధువులు, స్నేహితులను పిలిచి వన భోజనాలు నిర్వహించారు. నగర శివారు గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్యాంపస్‌లోని షిమ్లా మైదానంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి, ఆ చెట్టు నీడన అంతా కలిసి భోజనాలు చేశారు. ప్రకృతితో ఉన్న బంధాన్ని తెలియజెప్పేలా ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగాయి.

పని ఒత్తిడిని భరించే సామర్థ్యంపై అవగాహన

సైకాలజిస్టు రాజేశ్వర్ సాలామాన్‌ను సన్మానిస్తున్న మహిళలు

నేరేడ్‌మెట్, నవంబర్ 25 : వ్యక్తిత్వ స్వభావాలను బట్టి పని ఒత్తిడిని భరించే సామర్థ్యం మారతుందని ప్రముఖ సైకాలజిస్టు ప్రొఫెసర్, లైఫ్ కోచ్ డాక్టర్ రెవ రాజేశ్వర్ సాలమాన్ అన్నారు. సోమవారం వాయిపురి రిక్రియేషన్ సెంటర్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు అల్వాల్ సీడీపీవో స్వాతి ఆధ్వర్యంలో జయ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షురాలు జయశీల, కోశాధికారి జార్జి సహకారంతో ఏర్పాటు చేసిన ఒత్తిడిని భరించే సామర్థ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ ఇన్‌చార్జి కమిషనర్‌గా జి.రఘు

పీర్జాదిగూడ, నవంబర్25: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్‌గా జి.రఘు నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న త్రిలేశ్వర్‌రావు సెలవులపై వెళ్లడంతో ఉన్నతాధికారులు జి.రఘుకు బాధ్యతలు అప్పగించారు.నగరప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు.

గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి

ఘట్‌కేసర్: ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన పోచారం పోలీస్టేషన్‌లో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..యాద్రాది జిల్లా భవనగిరిలోని అర్బన్ కాలనీకి చెందిన డొంకెన పాండు గౌడ్(59) ఉప్పల్ నుంచి ఆర్టీసీ బస్సులో ఘట్‌కేసర్ వైపు వస్తూ ఉండగా పోచారం పోలీస్టేషన్ పరిధిలోని అన్నోజిగూడకు రాగానే గుండె పోటు వచ్చి బస్సులోనే పడిపోయాడు.కండక్టర్ సీపీఆర్ చేసి 108లో ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు దవాఖాన వైద్యులు ధృవీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు అలియాబాద్‌లో ఎమ్మెల్యే పర్యటన

శామీర్‌పేట, నవంబర్ 25 : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అలియాబాద్ గ్రామంలో పర్యటించనున్నట్లు ఆలయ నిర్వాహకులు పల్లె రాములుగౌడ్, బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి తాళ్ళ జగదీశ్‌గౌడ్‌లు ప్రకటనలో పేర్కొన్నారు. అలియాబాద్ శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి అభిషేకం, కల్యాణోత్సవంలో పాల్గొంటారు. ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, నవంబర్ 25: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఆదర్శనగర్, గాంధీనగర్, శ్రీసాయినగర్, స్వరూప్‌నగర్, స్వరూప్‌రెడ్డికాలనీ, సౌత్ స్వరూప్‌నగర్, ఎస్ఎన్‌కాలనీ, శ్రీశ్రీనగర్, మల్లికార్జున్‌నగర్, అమృత్‌కాలనీ, శ్రీనివాసకాలనీ, ప్రెండ్స్‌కాలనీ, కృష్ణారెడ్డికాలనీ, శేషసాయినగర్, ఏసియన్ థీయోటర్, సెవెన్‌హిల్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ ఏఈ నిఖిల్ తెలిపారు.

రేపు జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 25:అల్వాల్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 27న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డీ-ఫార్మ, బీ-పార్మ, ఎం-పార్మా చదివిన,ఆసక్తి గల యువతి, యువకులు WWW.NIC.GOV.IN పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9866465024, 7386809422 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అన్నారు.

మేడ్చల్‌లో 93 శాతం సర్వే పూర్తి

మేడ్చల్, నవంబరు 25 : ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల సర్వే మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 93 శాతం సర్వే పూర్తయిందని కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే కాకుండా మిగిలి ఉన్న కుటుంబ యజమానులు మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. ఫోన్‌లో అయితే 9618987141 నంబరులో సంప్రదించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 25: క్రిస్మస్ వేడుకలు-2024 కార్యక్రమాల్లో భాగంగా అర్హులైన అభ్యర్థులు, సంస్థలను గౌరవించుటకు నిర్ణయించిందని, అందుకు అర్హులైన క్రైస్తవ అభ్యర్థులు, సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.వీణ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవరంగం, వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాల్లో విశేషమైన సేవలందించిన క్రైస్తవులు 30 సంవత్సరాల (వ్యక్తులు) 10 సంవత్సరాల పైబడి సేవ చేస్తున్న క్రైస్తవ సంస్థలు అర్హులను తెలిపారు. అర్హులైన అభ్యర్థులు, సంస్థలు డిసెంబర్ 5వ తేదీలోపు కలెక్టరేట్‌లోని మైనార్టీ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు WWW.TSCMFC.IN వెబ్‌సైట్‌లో లేదా రాష్ట్ర క్రైస్తవుల అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సహాయ సంస్థ కార్యాలయంలో, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పొందవచ్చు, వివరాలకు 040-23391067 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

కాప్రా, నవంబర్ 25: ఏఎస్‌రావునగర్ డివిజన్ కుషాయిగూడలోని శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానం వారి నాలుగు నెలల హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు ప్రణీత్ కుమార్, ఈఓ వీరేశం, ఆలయ అనువంశిక చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. రూ.5లక్షల 83వేల280 ఆదాయం వచ్చినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.